# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 336 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 23-1-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర

- ఎన్నిసార్లు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

సిద్దిపేట,
దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారు? ప్రజల డబ్బులు ఎందుకు వృధా చేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు ప్రశ్నించారు. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి? దరఖాస్తు పెట్టిన -మిగతా 2 లో


- ప్రపంచస్థాయి ప్రమాణాలతో హైదరాబాద్ అభివృద్ధి
- ఫ్యూచర్ సిటీలో అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థ
- జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు
- తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టు
- దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పెట్టుబడులను ఆహ్వానించిన రేవంత్



# రవాణా రంగంలో పెట్టుబడుల వేట




దావోస్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రవాణారంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శరవేగంగా -మిగతా 2 లో




## నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

- ట్విటర్ వేదికగా భావోద్వేగానికి లోనైన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో -మిగతా 2 లో



## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు

- కొన్ని చిత్రాలను విడుదల చేసిన నాసా

లక్నో,
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. 45 రోజులపాటు సాగే ఈ మహాకుంభ మేళాలో భాగంగా త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల కోసం యూపీ సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక టెంట్లు వంటి నిర్మాణాలు చేపట్టింది. దీంతో మహాకుంభ్ మొత్తం ఓ -మిగతా 2 లో

# సోయిలేని కాంగ్రెస్ పాలన



- రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు
- కాంగ్రెస్ గూండాలు హద్దులు దాటుతున్నారు
- దాడి చేసిన వారిపై కాకుండా బాధితులపై కేసులా
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు కూడా రక్షణ లేకుండాపోతుందని, కాంగ్రెస్ గూండాలు హద్దులు దాటుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో దివ్యాంగుడైన ఒక మాజీ ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుండగులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు. బీఆర్ఎస్‌కు భయపడి నల్గొండ రైతు మహాధర్నాకు అనుమతి ఇవ్వలేదని.. ఫ్లెక్సీలు చింపి, ఏకంగా ఓ ప్రభుత్వ -మిగతా 2 లో



## అర్హులందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు

- దరఖాస్తు చేసుకుంటే మంజూరు ఇస్తాం
- విపక్షాల రెచ్చగొట్టే ప్రయత్నాలను నమ్మొద్దు
- కరీంనగర్ జిల్లాలో మంత్రుల హామీ

కరీంనగర్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదలందరికీ కార్డులు -మిగతా 2 లో




## బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్లాన్

- ఏడు పాయింట్లతో ఆప్ మేనిఫెస్టో

న్యూఢిల్లీ,
ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడుతున్నాయి. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంటోంది. పేద, మధ్య తరగతి ప్రజలను తమ వైపునకు తిప్పుకునేలా ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల -మిగతా 2 లో

## తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట

- రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు
- ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా
- తెలంగాణ వృద్ధిలో ఈ డేటా సెంటర్ మరో మైలురాయి : ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్,
తెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో పెట్టుబడుల వేట కొనసాగిస్తోంది. ఇదివరకే యూనిలీవర్, హెచ్‌సీఎల్ లాంటి దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కంట్రోల్ ఎస్ ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూపై -మిగతా 2 లో



# రవాణా రంగంలో పెట్టుబడుల వేట

(మొదటి తరువాయి)

అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. రాష్ట్ర ప్రజలు తక్కువ ఖర్చుతో.. వేగంగా ప్రయాణించాలనేది ప్రభుత్వ ఆకాంక్ష అని వివరించిన సీఎం.. అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యుత్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేసినట్లు వివరించారు. దేశంలో అత్యధిక ఈవీ వాహనాల విక్రయాలు తెలంగాణలోనే జరుగుతున్నాయన్నారు. మొబిలిటీతో పాటు.. పర్యావరణ అనుకూల వ్యవస్థలు అవసరమని, అందుకే జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దు తున్నామన్నారు. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టుకు సమీపంగా ఉండే ఏపీలోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో అనుసంధానం చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. నగరాల అభివృద్ధికి, భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ పునాది వంటిదన్నారు. తక్కువ ఖర్చు, వేగంగా చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయని సీఎం అన్నారు. కోటీ 20 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ లో దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని అందరినీ ఆహ్వానిస్తున్నాం. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది మా ప్రభుత్వ ఆకాంక్ష. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణహితంగా హైదరాబాద్ ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది మా అభిమతం. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్లో ఉండాలని కోరుకుంటున్నాం. ఎలక్టిక్ వెహికిల్స్ పై మేము ప్రత్యేక దృష్టిని సారించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశాం. భారత దేశంలోనే ఈవీ వాహనాలు అత్యధికంగా అమ్ముడు పోయే రాష్ట్రం తెలంగాణ అన్నారు. మొబిలిటీ ఒక్కటే అన్నింటికీ పరిష్కారం కాదు. ఇప్పుడున్న పరిస్థితులను పర్యావరణ అనుకూలంగా మార్చాల్సిన అవసరం ఉంది. అందుకే గ్రేటర్ హైదరాబాద్ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడుతున్నాం. తెలంగాణ డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌజ్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. తీరప్రాంతం లేని లోటును పూడ్చడానికి ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుకు రోడ్డు, రైల్వే మార్గాలతో అనుసంధానం చేస్తాం. నగరాల అభివృద్ధికి, వాటి భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ భవిష్యత్తుకు పునాది. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయి. హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉంది. దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నాం. ఇప్పుడున్న దానికంటే ఇది రెండింతలు ఎక్కువ. నేను నా బృందంతో కలిసి జ్యూరిచ్ నుంచి దావోస్ కు రైలులో ప్రయాణించాం. అదొక అందమైన అనుభూతిని కలిగించే ప్రయాణం. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నాం. ఆ రెండు రింగ్ రోడ్లను కలుపుతూ రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తాం. రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైను నిర్మించాలనే ఆలోచనలున్నాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అర్బన్ మొబిలిటీపై నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఇచ్చినందుకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ కు కృతజ్ఞతలు అని అన్నారు.

# ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర

(మొదటి తరువాయి)

ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుందని, ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టాం, మీ సేవలో అప్లికేషన్ పెట్టాం, ఇప్పుడు మళ్లీ గ్రామసభల్లో అప్లికేషన్ పెట్టుకున్నామని ప్రజలు అంటున్నారని, ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ దరఖాస్తులు కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. సిద్దిపేట పట్టణం గాడిచర్లపల్లి 15వ వార్డ్ లో నిర్వహించిన గ్రామ సభలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నం పెడుతామన్నారని, ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని హరీష్ రావు నిలదీశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వాన్ని చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఎగవేతల సిఎం రేవంత్ రెడ్డి, కోతల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కోతలు ఎన్నికల తర్వాత ఎగవేతలు అని చురకలంటించారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే యాసంగి వానకాలానికి కలిపి రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చారని, ఏడాది పూర్తయిందని ఒక్క ఇల్లయిన ప్రభుత్వం కట్టిందా? అని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళ్ళు లేవని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సి, ఎస్టిలకు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కోటిమంది కూలీలు ఉంటే కోతలు పెట్టి ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వడం సరికాదన్నారు. ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల రూపాయలు బాకీ పడిందని, 13 నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి అవ్వాతాతలకు 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తావని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నామని, వ్యవసాయ కూలీలందరికీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు

(మొదటి తరువాయి)

ఇస్తామని, ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఎవ్వరూ భయపడొద్దని మంత్రి చెప్పారు. వివిధ గ్రామసభల్లో మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పాల్గొని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామసభలో ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులు అన్నీ పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈరోజు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు ఇస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా జనవరి 21 నుంచి గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 24 వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. కాగా, ఈనెల 26న నుంచి అర్హులకు రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేసింది. ఈ సర్వేలో చాలామంది తమకు రేషన్ కార్డులు లేవని ఎన్యూమరేటర్ల కు తెలిపారు. ఈ విషయాన్ని ఎన్యూమరేటర్లు పైఅధికారులకు చెప్పారు. అయితే తొలుత అంతా కులగణన సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని భావించారు. కానీ గ్రామసభలు పెట్టి నూతన కార్డులు ఇస్తామని మంత్రులు ప్రకటించారు. ఈ మేరకు దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. ఈ క్రమంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్‌లో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నలభై వేల మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారని.. కానీ మేం అర్హులందరికి రేషన్ కార్డులు ఇస్తామన్నారు. నలభై లక్షల రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేయనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఆరు కిలోల సన్నబియ్యం ఉచితంగా ఇవ్వబోతున్నామని రాష్ట్ర ప్రజలకు మంత్రి చెప్పారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. వ్యవసాయయోగ్యమైన భూములకి ఏడాదికి రూ. 12 వేలు.. భూమిలేని రైతు కూలిలకి కూడా ఏడాదికి పన్నెండు వేలు ఇవ్వబోతున్నామని తెలిపారు. పెండింగ్‌లో నారాయణ పూర్ రిజర్వాయర్ పూర్తిచేసి తీరుతామని హామీ ఇచ్చారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి కావాలసిన నిధులు వెంటనే విడుదల చేస్తామని చెప్పారు.

# తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట

(మొదటి తరువాయి)



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు. తెలంగాణలో అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు తెలంగాణ బృందంతో భేటీ అనంతరం సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఓవరాల్ గా 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ రూపొందనుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలంగాణ ప్రతినిధులు అంచనా వేశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కంట్రోల్ ఎస్ వారు నెలకొల్పనున్న ఈ డేటా సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఐటీ సేవల సామర్థ్యం తెలంగాణలో పెరుగుఉందని, నగరంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణ ఐటీ సేవలలో మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం చేసుకోవడంపై గర్వంగా ఉందన్నారు. యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వినియోగ వస్తువుల తయారీలో యూనిలీవర్‌కు మంచి పేరుంది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుతో పాట్లు బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు యూనిలీవర్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆపై టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ సైతం హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకొచ్చింది. 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో 5000 మందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

(మొదటి తరువాయి)

ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల-ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోదికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం. కలిసికట్టుగా వారి కోసం ఎటువంటి వివక్ష లేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టిద్దాం. రాబోయే రోజుల్లో మన దేశ కుమార్తెలకు గొప్ప పురోగతిని, అవకాశాలను వస్తాయ్' అని మోదీ అన్నారు

# సోయిలేని కాంగ్రెస్ పాలన

(మొదటి తరువాయి)

ఆఫీసులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గూండాలు దివ్యాంగుడైన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని బూతులు తిడుతూ పోలీసుల ముందే దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. దాడి చేసింది మంత్రి గూండాలు అయితే.. పోలీసులు భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించిన తమ నేతను అరెస్ట్ చేసి.. దాడి చేసిన వారిమీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇదీ కాంగ్రెస్ అరాచక పాలన తీరని మండిపడ్డారు. తమ నాయకుడు కంచర్ల భూపాల్ రెడ్డి మీద జరిగిన పాశవిక దాడిని ఖండిస్తున్నానన్నారు. బాధ్యులపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు ఇదిలాఉండగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ తలసాని శ్రీనివాసరావు ఇంట్లో సమావేశమయ్యారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో కంచెలు వేసి కాపాడిన ప్రభుత్వ పార్కులకు కాంగ్రెస్ పాలనలో రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చేతకాదనే నిజాన్నిహైదరాబాద్ ప్రజలు అర్థం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కట్టడాలు, నిర్మాణాల నిర్వహణ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని ఈ ప్రభుత్వానికి సోయి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.

# కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు

(మొదటి తరువాయి)

పెద్ద నగరాన్ని తలపిస్తోంది. ఇందుకు సంబంధించి కొన్ని చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. మహాకుంభ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన తర్వాత తీసిన ఫొటోలను షేర్ చేసింది ఇస్రో. ఆ ఫొటోల్లో గతేడాది ఏప్రిల్‌లో మహాకుంభ్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా కనిపించింది. ఇక డిసెంబర్ 22 నాటికి నిర్మాణాలు వెలిశాయి. ఈ నెల 10న తీసిన ఫొటోల్లో ఓ పెద్ద నగరాన్ని తలపించేలా మహాకుంభ్ ప్రాంతం దర్శనమిచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సంక్రాంతి రోజున ప్రారంభమైన (జనవరి 13) మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో ముగుస్తుంది. 45 రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటుతుందని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాటు చేసింది యూపీ ప్రభుత్వం. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్‌ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు. హెల్త్‌కేర్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని సెటప్ చేశారు. రెండు 20 పడకల సబ్ సెంటర్ ఆస్పత్రులను, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక కుంభమేళా ప్రాంతంలో 125 అంబులెన్సులు అందుబాటో ఉంటాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటారు. మతపరమైన అకాడాలకు కూడా ప్రత్యేక టెంట్లను కేటాయించారు.

# బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్లాన్

(మొదటి తరువాయి)

హామీలను గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. మధ్య తరగతి ప్రజలను ఆకట్టుకునే ఏడు అంశాలను ఈ మేనిఫెస్టోలో పెంచుపర్చారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో బీజేపీని ఆప్ కేంద్ర ప్రభుత్వం ముందుంచిన ఏడు డిమాండ్లు ఇవే..కేంద్ర బడ్జెట్‌లో ఎడ్యుకేషన్ కేటాయింపులను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలి. ప్రైవేట్ స్కూల్ ఫీజులపై ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఉన్నత విద్య చదివే వారికి సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. హెల్త్ బడ్జెట్‌ను 10 శాతానికి పెంచాలి. అలాగే ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లింపులపై పన్ను రద్దు చేయాలి. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ.7 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర సరకులపై జీఎస్టీని ఎత్తివేయాలి. సీనియర్ సిటిజన్లకు బలమైన రిటైర్మెంట్ ప్లాన్, పెన్షన్ స్కీమ్స్ తీసుకురాలి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించాలి. దేశ వ్యాప్తంగా రైలు ప్రయాణ టికెట్లలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ కల్పించాలి.

## తెలుగు పంచాంగం 23/1/2025, గురువారం

సమయ సమాచారం
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 6:03
తిథి
కృష్ణ పక్ష నవమి
ప్రారంభం: జనవరి 22 సాయంత్రం 4:30
ముగింపు: జనవరి 23 సాయంత్రం 6:05
నక్షత్రం
ఆశ్లేషా
ప్రారంభం: జనవరి 22 సాయంత్రం 6:55
ముగింపు: జనవరి 23 రాత్రి 8:40
శుభ సమయాలు
అమృతకాలం: ఉదయం 8:40 నుండి 10:15 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 1:42 నుండి 3:05 వరకు
యమగండం: ఉదయం 6:50 నుండి 8:13 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 10:22 నుండి 11:04 వరకు
మధ్యాహ్నం 2:50 నుండి 3:32 వరకు
వర్జ్యం: సాయంత్రం 5:15 నుండి 6:50 వరకు
పండితుల సూచన
గురువారం రోజున విష్ణుమూర్తి పూజ శ్రేయస్కరమైంది. గురు గ్రహానికి సంబంధించి శక్తివంతమైన ఫలితాలను అందించేందుకు ఉపవాసం పాటించడం, దానం చేయడం, మరియు గురు బీజ మంత్రం జపం అనుకూలం.

## మైసిగండి మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు



కడ్తాల్, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)

మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ టి.శేఖర్, ఆలయ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ సిరోలి పంతునాయక్, ఈఓ స్నేహలత ఆధ్వర్యంలో 76, రోజుల హుండీ లెక్కింపులో భాగంగా పదిహేను లక్షల నాలుగు వేల డెబ్బై నాలుగు రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్పీ భాస్కర్, వి. అరుణ్, ఆలయ ఉప అర్చకులు మాదారం యాదగిరి, సిబ్బంది పి.కృష్ణ, బి.చంద్రయ్య, జి.రాములు, ఇ.శ్రీనివాస్, పత్య నాయక్, హర్షవర్ధన్, అన్నపూర్ణ సేవా ట్రస్టు, కెనరా బ్యాంక్ సిబ్బంది. పోలీసు సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో హెలికాప్టర్ టూరిజం !



శ్రీకాకుళం, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)

అరసవల్లి రథసప్తమి వేడుకల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో హెలికాప్టర్ టూరిజం నిర్వహిస్తున్నారు. ఈ టూరిజం డచ్ బిల్డింగ్ దగ్గర ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద ప్రారంభమవుతుంది. హెలికాప్టర్ టూరిజం ద్వారా ఆరుగురు ప్రయాణీకులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ప్రతి వ్యక్తికి రూ.2,000 వరకు ఛార్జ్ ఉండే అవకాశం ఉంది. హెలికాప్టర్ టూరిజం ఏర్పాట్లను అధికారులు ప్రస్తుతంలో చేపడుతున్నారు మరియు అధికారిక ప్రకటనను మరొక రెండు మూడు రోజుల్లో వెలువడే అవకాశం ఉంది. ఈ హెలికాప్టర్ టూరిజం ద్వారా పక్షుల చూపులోనుండి శ్రీకాకుళం జిల్లా అందాలను ఆనందించవచ్చు. ఇది రథసప్తమి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆశిస్తున్నారు. ఈ టూరిజం ద్వారా సందర్శకులు కొత్త అనుభవాన్ని పొందగలరు. అధికారుల ప్రతిపాదనలు సక్రమంగా కొనసాగుతున్నాయని వారు తెలిపారు. ఈ హెలికాప్టర్ టూరిజం ప్రజలకు కొత్త అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయం

### – తల్లోజు ఆచారి



ఆమనగల్లు,జనవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

: ఆమనగల్లు పట్టణంలోని సాయి నగర్ కాలనీలో కోట తిరుపతయ్య ఇంటి వద్ద నుండి ఎరువ విజయ్ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 6వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి దివ్య శ్రీకాంత్ సింగ్, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ ఆధ్వర్యంలో లో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ జర్నల్ ఫండ్ నిధులతో రూ. 5 లక్షల వ్యయంతో ఈ రోడ్డును నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి సత్వరమే చొరవ చూపాలని, అన్ని వార్డుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులు చేయడం ముఖ్యమని ఆయన అన్నారు. మున్సిపాలిటీలో సీసీ రోడ్లు వేగవంతంగా నిర్మిస్తున్నారని, దశల వారీగా అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని స్థానిక కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అమంగల్ మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్, మాజీ జెడ్పీటీసీ కండే హరిప్రసాద్, కౌన్సిలర్ విజయ్ కృష్ణ, శ్రీశైలం యాదవ్, చెన్నకేశవులు, కో ఆప్షన్ నెంబర్ శ్రీధర్, బూత్ అధ్యక్షులు గుజ్జరి శ్రీను, ఉపాధ్యక్షులు కామోజీ సాయికుమార్, బిజెపి నాయకులు రామ్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, గజ్జి బాలకృష్ణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడి, వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో సీసీ రోడ్లు వేగవంతంగా జరుగుతున్నాయని, దశల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు హామీ ఇచ్చారు.

## అంగన్ వాడి కేంద్రాలకు ఉచిత అక్షరమాల పటాలు అందజేసిన

### -పాలమూరు స్వచ్ఛంద సేవకుడు డా.నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్.



పాలమూరు జిల్లా జనవరి22 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :

డా.నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ అంగన్వాడీ కేంద్రాలకు ఉచితంగా అక్షరమాల పటాలను పంపిణి చేయడం జరిగినది. ఈసందర్భంగా మాట్లాడుతూ గతములో ప్రతిఒక్కరికి ఇవ్వడం జరిగినది. ఈసారి అలా కాకుండా కొన్ని అంగన్వాడీ కేంద్రాలకు మాత్రం తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మరియు టేబుల్స్ ముద్రించి మా నాన్నగారి పేరుమీద ఉచితంగా పంపిని చేయడం జరుగుతున్నది. అంతేకాక ఈరోజు మొనప్పగుట్ట అంగన్వాడీ కేంద్రం మూడులో ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎ సూపెర్వైజర్ నాగమణి, అంగన్వాడీ కేంద్రం టీచర్లు చంద్రకళ, క్రిస్టియన్ కాలనీ పద్మ, అయమ్మ శోభతో పాటు కేంద్రములోని పిల్లలు పాలుగోనడం జరిగినది. ఐసిడిఎ సూపెర్వైజర్ నాగమణి మాట్లాడుతూ మంచి ఉద్దేశముతో చేస్తున్న ఉచితంగా పంపిణి చేస్తున్నారు మున్ముందు కూడా ఇలాగే మంచి కార్యక్రమంలు చేయాలనీ చెప్పడం జరిగినది.

## దరఖాస్తులు స్వీకరణ నిరంతర ప్రక్రియ



దేవరకొండ, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)

దేవరకొండలో అర్హులైన దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ అన్నారు. బుధవారం పదో వార్డ్ లో నిర్వహించిన వార్డు సభ నిర్వహణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన నూతన రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని ఆయన చెప్పారు. దరఖాస్తుదారులు ఆందోళన చెందవద్దని, నిరంతర ప్రక్రియలో తమ దరఖాస్తులు స్వీకరించబడతాయని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జయప్రకాష్, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి

### -ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





షాద్ నగర్, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా, పట్టణంలోని పలు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు వేల సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ తీశారు. ర్యాలీ ఎమ్మార్వో కార్యాలయం నుండి రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ర్యాలీలో విద్యార్థులతో పాటు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వేగ పరిమితికి మించి వాహనాలు నడపొద్దని, కచ్చితంగా హెల్మెట్ ధరించి బైక్ నడపాలని, సీటు బెల్టు ధరించి కారు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. ప్రజల్లో అవగాహన కోసమే విద్యార్థులతో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.

## కల్వకుర్తి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ సంక్షేమ సంఘం ఏజెంట్స్ కి ఐడీ కార్డుల అందజేత



కల్వకుర్తి, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)

కల్వకుర్తి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈరోజు కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ నందు కల్వకుర్తి మరియు పట్టణ పరిసర గ్రామాల ఏజెంట్లకు ఐడి కార్డులు అందజేశారు. అక్రమ వెంచర్లలో ఉన్న ప్లాట్ల రాళ్లను తొలగించి, అక్కడ ఉన్న మధ్యతరగతి కుటుంబాలు ప్లాట్లను కొనుగోలు చేయాలని పలువురు ఏజెంట్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కమిటీ సభ్యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## బస్తీలో హరిజన బస్తీలో రోడ్డును ప్రారంభించిన కార్పొరేటర్

### -పాల్గొన్న షేక్‌పేట డివిజన్ ??కాంగ్రెస్ అధ్యక్షులు డి.సత్యనారాయణ




షేక్‌పేట, జనవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

బస్తీ సమీపంలో రోడ్డు మంజూరు చేయబడింది. మరియు షేక్‌పేట కార్పొరేటర్ ఫరాజ్ ఉద్దీన్ ప్రారంభించారు. కార్యక్రమంలో షేక్‌పేట డివిజన్ ??కాంగ్రెస్ అధ్యక్షులు డి.సత్యనారాయణ, ఎఇ మోహన్‌రావు, డిఇలు సి.బాల్‌రాజ్, ముఖేష్, చంద్రకుమార్, లక్ష్మణ్, బాలి తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ నుండి పలు ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసులు ప్రారంభం



షాద్ నగర్, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)

షాద్ నగర్ బస్ డిపో నందు మేకగూడ, సంఘిగూడ బస్సు సర్వీసును, అలాగే షాద్ నగర్ డిపో నుంచి కోల్లాపూర్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట్ కు వెళ్ళే ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కొత్త సర్వీసులు ప్రజలకు సౌకర్యంగా మారుతాయని, ఆ ప్రాంతాల ప్రజలు ఈ సర్వీసులను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. కొత్త సర్వీసులు ప్రారంభం కావడంతో ప్రయాణికుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి వార్డు ప్రతి ఊరు బాగు చేసుకుందాం






**-నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**
**-గత పాలకుల పాలనలో పడకేసిన పట్టణాభివృద్ధి**
**-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఊరు ప్రతి వార్డు బాగు చేసుకుందామని,నిరుపేదలందరికీ ప్రభుత్వ ఫలాలు అందించడమే లక్ష్యంగా మన ప్రభుత్వం ముందడుగు వేస్తుందని బుధవారం వనపర్తి ప్రజా పాలన సభలో మ్మెల్యే మెగారెడ్డి ఆంన్నారు. వనపర్తి మున్సిపాలిటీలలోని నిరుపేద కూలీలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధి చేకూరేలా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అమలయ్యే విధంగా చూస్తామని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి పట్టణంలోని 13, 14 19,, 20, 21, 22, 23, వార్డులలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.వనపర్తి పట్టణంలోని వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల పరిశీలనలో పట్టణంలోనూ నిరుపేద కూలీలు ఉన్నారని గుర్తించామని, ఇందుకు సంబంధించి పట్టణాలలో ఉన్న నిరుపేద కూలీలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి.ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అమలయేలా చూస్తామని ఎమ్మెల్యే అన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోపట్టణాలు, గ్రామాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని, నాయకులు దోచుకుని దాచుకున్నారే తప్ప నిరుపేద ప్రజల గురించి పట్టించుకోలేదని విమర్శించారు.పదేళ్లలో ఏ ఒక్కరికి ఒక రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని,నేటి ప్రజా పాలన గ్రామసభల్లో వందలాదిగా రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు.గ్రామాలలో ఏడాదికో 10 ఇండ్లు నిరుపేదలకు అందించిన బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరేదని, వీటిపై దృష్టి సారించకుండా సొంత లాభం చూసుకున్నారన్నారు.గ్రామాల్లోని నిరుపేదలు గత ప్రభుత్వ పాలనలో పదేళ్లుగా దగాపడ్డారని నేడు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని అన్నారు.రైతు భరోసా భూమిలేని నిలుపేదలకు అందించే రూ 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల అందజేతకు సంబంధించి నేడు జరుగుతున్న గ్రామసభల్లో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అధికారులు తయారుచేసిన జాబితాలో కొందరు పేర్లు ఉండొచ్చు ఉండకపోవచ్చునని అలాంటివారు ఎలాంటి నిరాశకు గురి కాకుండా నేడు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో ప్రజా పాలన అందించే ఉద్దేశంతోనే ప్రభుత్వం ముందుకెళుతుందని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలితాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా స్థానిక సంస్థల అదనం కలెక్టర్ సంచిత గంగ్వార్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్లు బ్రహ్మం చారి వెంకటేష్, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, చీర్ల సత్యం, నందిమల్ల భువనేశ్వరి శ్యామ్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా మోదీపాలన

**-బిజెపి నాయకులు సబిరెడ్డి, పురుషోత్తం రెడ్డి**



**వనపర్తి, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** బుధవారం వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన సంవిధాన్ గౌరవ అభియాన్ లో భాగంగా ఎస్సీ కాలనీ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ బిజెపి పార్టీకి బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే శిరోధార్యమని కానీ కాంగ్రెస్ పార్టీ ఏనాడు అంబేద్కర్ ని, రాజ్యాంగాన్ని గౌరవించలేదని దేశంలో 20 బిజెపి పాలిత రాష్ట్రాల్లో నిర్దిష్ట సమయంలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయని తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి అయిన ఎన్నికలు నిర్వహించట్లేదని ఎద్దేవా చేశారు. సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలోడా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతికై స్వచ్ఛభారత్,బేటి బచావో,బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన,కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి అన్న యోజన పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన జన్ ధన్ అకౌంట్ స్టార్టప్ ఇండియా మేక్ ఇన్ ఇండియా ఆత్మ నిర్భర్ భారత్ జాతీయ ఉపాధి హామీ పథకం వైకుంఠధామాలు హరిత హారాలు గ్రామీణ సడక్ యోజన పీఎం ఆవాస్ యోజన ముద్ర యోజన విశ్వకర్మ యోజన ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ దీదిద్రోన్ యోజన వంటి వందలాది సంక్షేమ పథకాల అమలుతో గత పదేళ్ళలో 25 కోట్ల పేదలు బీదరికం నుంచి బయటపడ్డారని కరోనాతో అతలాకుతమైన ప్రపంచంలో అనేక దేశాల అధ్యక్షులు ప్రధాన మంత్రులు రాజీనామా చేశారని కానీ కరోనాకు ఎదురొడ్డి నిలిచి దేశీయంగా రెండు కరోనా వ్యాక్సిన్లు ఉత్పత్తి తో 120 కోట్ల మందికి రెండు డోసుల ఉచిత వ్యాక్సిన్, మానవతా దృక్పథంతో ప్రపంచ దేశాలకు ఉచిత వ్యాక్సిన్ అందించాడని 2020 నుండి 2029 వరకు దేశంలోనే 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం అంటే గాంధీల కుటుంబమని బిజెపికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే సర్వోన్నతమైనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు మెంటే పల్లి మాజీ సర్పంచులు బారయ్య రామకృష్ణ శక్తి కేంద్రం ఇంచార్జి తిరుమలయ్య బూత్ కమిటీ అధ్యక్షుడు అధ్యక్షులు మంద సోమన్న తిరుమలేష్ అంజి రాముపెద్ద ఎత్తున గ్రామంలోని మహిళలు రైతులు యువకులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**షాద్ నగర్, జనవరి 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** షాద్ నగర్ నియోజక వర్గంలోని ప్రజలు ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ, నియోజక వర్గంలోని పలు గ్రామాలకు చెందిన 61 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన దాదాపు 22 లక్షల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

# సంఘామేశ్వర లాడ్జ్ లో శవమై తేలిన శివలిల.

**-అనుమానాస్పద స్థితిలో మృతి**
**-ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన..**
**-సంఘటన స్థలంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు..**



**షాద్ నగర్, జనవరి 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కందివనం గ్రామానికి చెందిన శివలిలా కనుమరుగయింది. గత రెండేళ్ల క్రితం ప్రమాదంలో భర్తను కోల్పోయిన శివలిల తన పనేండేళ్ల కుమారుడితో కలిసి తన పుట్టినిల్లు నర్సప్ప గూడాలో జీవనం సాగిస్తుంది. గత మూడు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తితో జంటగా సంగమేశ్వర లాడ్జ్ కు చేరుకుంది.మూడు రోజులుగా గదిలోనే నివసిస్తున్నారని భావించిన లాడ్జ్ నిర్వహకులకు రూంలో నుండి దుర్వసన వెదజల్లడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గది తలుపులు తెరిచి చూడగా విగతాజీవిగా పడి ఉన్న శివలీల మృత దేహాని గుర్తించారు.వెంటనే అంబులెన్సు సహాయంతో పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతికి గల కారణలపై తమదైనా శైలిలో దర్యాప్తు చేస్తున్నారు షాద్ నగర్ పోలీసులు.

# లెక్కలు తేలలేదు - రెండో రోజూ రెయిడ్ కంటిన్యూ !



**హైదరాబాద్, , జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హైదరాబాద్ లోని టాలీవుడ్ అగ్రనిర్మాతలపై జరుగుతున్న ఐటీ సోదాలు రెండో రోజుకు చేరాయి. ఎస్‌వీసీ, మైత్రి, మ్యాంగో మీడియా సంస్థల్లో లెక్కలు ఆరాతీస్తూ తనిఖీలు కొనసాగిస్తున్నారు. సినిమాలకు పెట్టిన బడ్జెట్ వచ్చిన ఆదాయ.. వాటిపై కట్టిన ట్యాక్స్ ను ఆరా తీస్తున్నారు. నిన్న దిల్ రాజు భార్య తేజస్వినితో.. బ్యాంకు లాకర్లు తెరిపించిన అధికారులు ఈ రోజు మరికొన్ని ఆస్తుల లావాదేవీలను పరిశీలించే అవకాశం ఉంది. దిల్ రాజును ఐటీ అధికారులు బయటకు పోనివ్వడం లేదు. ఈ రోజు ఎస్‌వీసీ ఆఫీస్‌కు దిల్ రాజును తీసుకెళ్లి అక్కడ మరిన్ని వివరాలపై ప్రశ్నించే అవకాశం ఉంది. నిర్మాతలకు ఫైనాన్స్ చేసిన ఫైనాన్షియర్ల దగ్గర ఇప్పటికే పూర్తి వివరాలు సేకరించారు. మొత్తం 55 బృందాలుగా జూబ్లీహిల్స్,బంజారాహిల్స్, మాదాపూర్, కొండాపూర్ లలో ఎనిమిది చోట్ల సోదాలు సాగుతున్నాయి. ప్రధానంగా దిలీప్ రాజు దిల్ రాజు నివాసం, కూతురు హన్సిత నివాసం, సోదరుడు శిరీష్ నివాసాల్లో సోదాలు సుదీర్ఘంగా సాగుతున్నాయి. ఈ ఐటీ దాడులు ఆషామాషీగా లేవని.. పక్కా సమాచారంతోనే అధికారులు వచ్చారని భావిస్తున్నారు. అదే సమయంలో టాలీవుడ్ వరుసగా సినిమాలు నిర్మిస్తున్న మరికొంత మంది భారీ నిర్మాతలపైనా ఐటీ అధికారుల దృష్టి ఉందని అంటున్నారు. ఈ సోదాలు ఇవాళ ముగుస్తాయా కొనసాగుతాయా అన్నది కూడా సస్పెన్స్ గా మారింది.

# పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధిద్దాం




**వనపర్తి , జనవరి 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** బుధవారం చిట్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించబడింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, సరైన వసతులు కల్పిస్తున్నప్పటికీ, ఫలితాలలో గొప్పగా రాణించకపోవడం పైచర్చించి,విద్యార్థులపై శ్రద్ధ వహించడానికి వారిని చదువు పట్ల శ్రద్ధ వహించడానికి, పాఠశాలలో వారు ప్రవర్తిస్తున్నా విదానాన్ని తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చ జరిగింది, తల్లిదండ్రుల నుంచి సపోర్ట్ కావాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.ఈ కార్యక్రమానికి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్య లో హాజరు అయినారుఅని చిట్యాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా అండర్ -19, 20- 20 ఛాంపియన్షిప్ లో బీహార్ పై చెన్నై జట్టు విజయం..

### -మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందజేసిన రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి...



**అంబర్పేట్, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** 18వ రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా అండర్ -19, 20- 20 ఛాంపియన్షిప్ లో బీహార్ మరియు చెన్నై మ్యాచ్ లో చెన్నై జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కరణ్ కన్నన్ కు అందజేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, రాష్ట్ర ఫిషరీ మెట్టు సాయికుమార్, మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గౌడ్, ఆర్ లక్ష్మణ్ యాదవ్, నాగభూషణం, ఆర్గనైజింగ్ సెక్రటరీ శంభుల శ్రీకాంత్ శ్రీకాంత్ గౌడ్, అప్సర్, యూసుఫ్ బాయి, అమర్ జీత్ కుమార్, సయ్యద్ సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

### - యాచారం మండల విద్యాధికారి పాండురంగారెడ్డి



**యాచారం,జనవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని యాచారం మండల విద్యాధ్ఙిరి పాండురంగారెడ్డి సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025 కార్యక్రమంలో భాగంగా యాచారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మండల విద్యాధ్ఙిరి పాండురంగారెడ్డి మాట్లాడుతూ... హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతోపాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కోయిలకొండ పర్యటనలో ఎంపీ డీకే అరుణకి ప్రజల వినతి



**నారాయణపేట, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని కోయిలకొండలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పర్యటించారు. ఈ సందర్భంగా, నారాయణపేట జిల్లా కోటకొండ మరియు మహబూబ్ నగర్ జిల్లా గార్లపాడును మండలాలుగా ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాలు అందజేశారు. ఎంతో కాలంగా మండలాల కోసం పోరాడుతున్న ప్రజల కోసం అధికారులతో చర్చించి, మండలాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని డీకే అరుణ భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు.

# ఉద్యోగులకు హెల్త్ స్కీంను సత్వరమే అమలు చేయాలి






### -పీఆర్సీ కమిటీ నివేదికను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలి
### -జీఓ 317 బదిలీలపై సీఎం ధన్యవాదాలు
### -తెలంగాణ ఉద్యోగుల జేఏసీ తీర్మానాలను వెల్లడించిన ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి ...

**హైదరాబాద్, జనవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలోని ఉద్యోగులకు హెల్త్ స్కీమును వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి కోరారు. పీఆర్సీ కమిటీ నివేదికను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. జనరల్ ఎన్నికల కోసం బదిలీ చేసిన తహాశీల్దార్లను వెంటనే సొంత డిపార్ట్‌మెంట్‌కు పంపించాలని కోరారు. తెలంగాణ ఉద్యోగు జేఏసీ సమావేశం బుధవారం హైదరాబాద్‌లో ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. భార్యభర్తల, వితంతువుల, వికలాంగుల, మెడికల్ కేటగిరి కింద ఉద్యోగులను జోన్స్ ట్రాన్స్‌ఫర్స్, పరస్పర, ఎన్నికల బదిలీలను చేసినందుకు ఈ సందర్భంగా టీజీఈజేఏసీ తరుపున ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి కృతజతలు తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ జీపీఎఫ్, లీవ్ సాలరీ, మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. వీటితో పాటు పెండింగ్‌లో ఉన్న వాహన రవాణ భత్యాలను సైతం తక్షణమే విడుదల చేయాలని కోరారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి దశల వారీగా అమలు చేసుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో చేసిన పలు తీర్మానాలను లచ్చిరెడ్డి వెల్లడించారు. సమావేశంలో జేఏసీలోని అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. హౌస్ బిల్డింగ్ అడ్వాన్సు, ఇతర లోన్స్ అడ్వాన్సులను పెంచాలి. ఇ-కుబీర్‌లో రూ.10 లక్షల లోపు పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలలో మౌళిక సదుపాయాలను కల్పించాలి. ఇందుకు కావాల్సిన బడ్జెట్‌ను పెంచాలి. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అదే రోజునే వారి పెన్షన్ బినిఫిట్స్‌ను అందించాలి. వివిధ విభాగాలలో సర్దుబాటు చేసిన వీఆర్ఓలను ప్రతి గ్రామానికి ఒకరు పని చేసే విధంగా ఫోస్ట్ చేయాలి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి. ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంట్ సీలింగ్‌ను 300 రోజుల నుంచి 360 రోజులకు పెంచాలి. ఉద్యోగులకు డ్యూటీ నైపుణ్యాలను పెంపొందించుటకు ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో శిక్షణ ఏర్పాటు చేయాలి. వివిధ కేడర్‌లోని రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ కొరకు రెవెన్యూ అకాడమీని ఏర్పాటు చేయాలి. సెక్షన్ 197 ఆఫ్ సీఆర్‌పీసీ ప్రకారం హెచ్‌ఓడీల ముందస్తు అనుమతి లేకుండా ఉద్యోగులపై క్రిమినల్ చర్యలు చేపట్టరాదు. ఉద్యోగులు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలి. ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్‌మెంట్ సీలింగ్ పరిమితిని పెంచాలి. ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలి. ఉద్యోగుల రిటైర్‌మెంట్ గ్రాట్యుటీని రూ.20 లక్షలకు తక్కువ కాకుండా పెంచాలి. ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఏ పరిమితిని 30శాతం మరియు 35శాతాలకు పెంచాలి. పీఆర్సీలె ఎస్‌జీటీ,ఎస్‌ఏల మధ్య వేతన వ్యత్యాసాలను తగ్గించాలి. ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును కల్పించాలి. ప్రతి ప్రాధమిక పాఠశాలకు పీఎస్ హెచ్‌ఎం పోస్టును మంజూరు చేయాలి రాబోయే ఖాళీలలో జీఓ 317ద్వారా బదిలీ చేయబడిన అన్ని రకాల స్పౌస్ వాళ్లతోనే సర్దుబాటు చేయాలి. జీఓ నం. 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగులను కూడా వారి సొంత జోన్లల్లోకి పంపించాలని కోరారు. జీఓ నం. 317 ద్వరా ఏర్పాటు చేసిన ఆప్షన్‌లో సింగిల్ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని, పీహెచ్‌సీలకు ప్రమోషన్లల్లో 4శాతం రిజర్వేషన్ కల్పించాలి. గత నెల రోజుల కాలం నిరసన తెలిపి ఎలాంటి న్యాయపరమైన హామీ పొందకుండా ఉండిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు న్యాయం చేయాలి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఫే స్కేల్ ఏర్పాటు చేయాలని,

-సీపీఎస్ ఉద్యోగుల నుంచి తీసుకున్న సొమ్మును వారు మరణించిన సమయంలో ఇచ్చి ఫ్యామిలీ ఫెన్సన్ కూడా అందించాలని,

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసును కోతలు లేకుండా కొనసాగించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలి.


# మేడ్చల్ మెట్రో రైలును డబిల్ పూర్ వరకు విస్తరించాలి

### మెట్రో రైల్ ఎం డి ఎన్వీఎస్ రెడ్డి కి డా.ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ వినతి



**మేడ్చల్- మల్కాజ్గిరి, జనవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రెండు సంవత్సరాల అలుపెరగని పోరాటం మరియు ఆన్ లైన్ లో ఇరవై ఒక్క వేల సంతకాల సేకరణ ఫలితంగా మేడ్చల్ ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర కానుకగా మెట్రో రైల్ అనుమతి మంజూరు చేస్తూ డీపీఆర్ సిద్ధం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోరిక మేరకు నిర్ణయించడం తెలిసిందే. ఈ సందర్భంగా, నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి అధ్యక్షుడు మరియు లాస్య ఇన్ఫోటెక్ చైర్మన్ డా.ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, మేడ్చల్ జిల్లా సాధన సమితి ప్రెసిడెంట్ పాతూరి సుధాకర్ రెడ్డి మరియు వారి బృందంతో కలిసి మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి మేడ్చల్ మెట్రో రైల్ మార్గం మరియు స్టేషన్స్ కోసం కొన్ని ముఖ్యమైన సూచనలను సలహాలను విన్నవించడం జరిగిందని తెలిపారు. డబిల్పూర్ మరియు మేడ్చల్ ప్రభుత్వ స్థలాలు ఉన్నందున మెట్రో రైల్ డిపో ఏర్పాటుకు సానుకూలంగా ఉంటుందని డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మరియు బృందం అధికారులకు వివరించారు. సూచనలను స్వీకరించిన తరువాత ఎన్వీఎస్ రెడ్డి డీపీఆర్ తయారు చేస్తున్న ఉన్నత అధికారులను వెంటనే వారి కార్యాలయానికి పిలిపించి నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి సూచించిన సలహాల గురించి చర్చించడం జరిగిందని కొంపల్లి ఐటీ ఎంట్రిన్యూర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ తెలియజేశారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకొని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి చాలా సానుకూలంగా స్పందించారని, వారి విలువైన సమయాన్ని మాకు కేటాయించారని, వెనువెంటనే ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం మరియు చర్చించడం జరిగిందని వెంకటేశ్వర్లు యాదవ్ సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా, ఫిబ్రవరి 20, 2022 రోజున మెట్రో రైల్ ఫేజ్ 2 సర్వే జరిగిన కార్యక్రమంలో ఐటీ డిపార్ట్మెంట్ సీఆర్ఓ అమర్నాథ్ రెడ్డి సహకారంతో తను మేడ్చల్ మెట్రో రైల్ కోసం వినతిపత్రం సమర్పించినట్లు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాతూరి సుధాకర్ రెడ్డి ,కె .అవినాష్ చారి, నరేందర్ రజక, దొంతారా బోయిన సాయి కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిటాల సునీత మనమరాలు పుట్టినరోజు వేడుకలకు హాజరైన శ్రీనివాస్ గౌడ్



**వెల్దండ, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లా పరిధిలోని రాప్తాడు నియోజకవర్గం వెంకటాపూర్ గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మనమరాలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వెల్దండ మండలానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త శ్రీనివాస్ గౌడ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిధంగా, ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ అమలు చేయకపోవడం దురదృష్టకరం

## – నరేష్ దండు



**హైదరాబాద్, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):** దేశవ్యాప్తంగా పేదలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం తెలంగాణలో అమలు చేయకపోవడం దురదృష్టకరమని సామాజిక కార్యకర్త నరేష్ దండు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమానికి మార్గదర్శకంగా నిలిచిన ఈ పథకాన్ని అమలు చేయలేకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం తన 40% నిధులు కేటాయించకపోవడంతో ప్రజలు ఈ పథకం ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. 2018 నుంచి 2021 వరకు పథకాన్ని నిర్లక్ష్యం చేయడం, ఇప్పుడు అదే తీరును కొనసాగించడం రాష్ట్ర ప్రజలపై తీవ్ర అన్యాయంగా ఉంది అని నరేష్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని బలంగా ప్రచారం చేస్తోందని, కానీ ఈ పథకం ఎంతమేరకు ప్రజల అవసరాలను తీర్చగలుగుతుందో ప్రశ్నార్థకమని నరేష్ దండు అభిప్రాయపడ్డారు. ఆరోగ్యశ్రీ పేరుతో పేదలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదు. ఆయుష్మాన్ భారత్ వంటి ప్రామాణిక పథకం తెలంగాణ ప్రజలకు తప్పనిసరి అవసరం అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక మాదిరిగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయడంలో విఫలమైందని నరేష్ తెలిపారు. కర్ణాటకలో యువ బీజేపీ నేత తేజస్వీ సూర్య నిర్విరామంగా ప్రయత్నించి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం గమనించాలి. ఇదే తీరులో తెలంగాణలో కూడా ఈ పథకానికి జీవం పోయాలి అని నరేష్ సూచించారు. తెలంగాణ ప్రజల తరఫున తేజస్వీ సూర్య త్వరలో కేంద్రానికి నివేదిక సమర్పించనున్నారని నరేష్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సహకరించకపోయినా, కేంద్ర ప్రభుత్వం నూటికి నూరు శాతం నిధులు సమకూర్చి ఈ పథకాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉంది అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల ఆరోగ్యంపై రాజకీయం చేయడం తగదని, పథకం ద్వారా పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నరేష్ దండు విజ్ఞప్తి చేశారు. ఆయుష్మాన్ భారత్ అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేదలు అత్యవసర వైద్య సౌకర్యాల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని నరేష్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటే ప్రజల ఆరోగ్యం పట్ల ప్రాధాన్యత పెరుగుతుంది. తెలంగాణ ప్రజలు కూడా దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజల మాదిరిగా ప్రామాణిక వైద్య సేవలను పొందగలుగుతారు అని నరేష్ దండు అన్నారు.

# ఆమనగల్లో గ్రామ సభ రసాభాస





**ఆమనగల్లు, జనవరి 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్**

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేసేందుకు చేపట్టిన గ్రామ సభ ఆమనగల్లు మున్సిపాలిటీలో రసాభాసగా జరిగింది. ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డులో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ సభలో, లబ్దిదారుల జాబితాను అధికారులు వార్డు ప్రజలకు చదివి వినిపించారు. తమ పేర్లు జాబితాలో లేకుండా, అనర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు, ధనవంతుల పేర్లు ఉన్నాయంటూ అర్హులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "మా పేర్లు ఎటుపోయినయ్?" అంటూ ప్రజలు అధికారులపై నిరసన వ్యక్తం చేశారు. "మాకు జాగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లు ఎందుకు రాలేదు? ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి మళ్లీ ఎలా ఇస్తున్నారు?" అంటూ ప్రశ్నించారు. పేదలకు న్యాయం చేయకుండా కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేస్తున్నారని, ప్రజా పాలన అంటే ఇదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ ప్రజలు, అర్హులందరికీ పథకాలు అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. కమిషనర్ స్పందించక ముందే సభ నుండి వెళ్లిపోవడం, తరువాత తూతూ మంత్రంగా దరఖాస్తు ఫారాలు తీసుకుని సభను ముగించడం జరిగింది. ఈ సభలో, పేద ప్రజలు తమ సమస్యలను అధికారులు, పాలకులకు వెల్లడిస్తూ, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# చారకొండలో సైబర్ ఫ్లాట్ అవగాహన కార్యక్రమం



**చారకొండ, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫరేషన్ మరియు ఉర్కొండ ఆర్థిక అక్షరాస్యత కేంద్రము ఆధ్వర్యంలో బుధవారం బ్యాంకు సేవలు, సైబర్ ఫ్లాట్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉర్కొండ ఆర్థిక అక్షరాస్యత కేంద్రము అధికారులు నరేష్ మరియు కిషోర్ గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలను ఎలా ఉపయోగించుకోవాలి, జీవిత బీమా మరియు ప్రమాద బీమా వినియోగించే విధానం, సైబర్ నేరాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలి వంటి విషయాలను వివరించారు. జూపల్లి గ్రామ పెద్దలు గోరంట్ల మహేష్ యాదవ్, ఎండి సిరాజ్, మాజీ ఉపసర్పంచ్ కలమందల జగపతి, గజ సైదులు, ఎండి చాంద్, అంకిల గెలువయ్య, కృష్ణయ్య మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

# టాస్క్ ఆధ్వర్యంలో యూబీఎస్ కంపెనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు నియామక పత్రాల అందజేత




**హైదరాబాద్, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణతరగతుల ద్వారా ప్రముఖ యూబీఎస్ కంపెనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ఈరోజు నియామక పత్రాల అందజేయడం జరిగింది. టాస్క్ సి.ఇ.ఓ శ్రీకాంత్ సిన్హా గారు మరియు టాస్క్ సి.ఓ.ఓ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి చేతుల మీదుగా విద్యార్థులకు నియామక పత్రాలు అందించారు. టాస్క్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు దాదాపు 300 మంది ఈడబ్ల్యూఎస్ కేటగిరి విద్యార్థులకు టెక్నికల్ మరియు సాఫ్ట్ స్కిల్ విభాగాలలో శిక్షణ తరగతులు నిర్వహించారు. యూబీఎస్ కంపెనీ వారు నిర్వహించిన ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా నైపుణ్యం కలిగిన 63 మంది విద్యార్థులు ఆరు లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగ అవకాశం పొందారు. ఈరోజు టాస్క్ కార్యాలయంలో ఎంపికైన 63 మంది విద్యార్థులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి, విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించి, యూబీఎస్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలను పొందేందుకు సహాయపడిన టాస్క్ సంస్థను ప్రశంసించారు.

# కందుకూరులో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**కందుకూరు, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఈ నెల 25వ తేదీ శనివారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు కందుకూరు డివిజన్ (33 కేవీ విద్యుత్ ఉపకేంద్రం కందుకూరు) ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు (ప్రత్యేక కోర్టు) నిర్వహించబడుతుంది. కందుకూరు, మహేశ్వరం, బాలాపూర్, పహాడిషరీఫ్, అమనగల్, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల ప్రాంతాలకు చెందిన వినియోగదారులు ఈ సదస్సులో పాల్గొనవచ్చు అని ఈ సదస్సులో విద్యుత్ సరఫరాలో తరచుగా జరిగే అంతరాయాలు, విద్యుత్ హెచ్చు తగ్గు సమస్యలు, విద్యుత్ మీటర్ సమస్యలు, కొత్త సర్వీసులు ఇవ్వుటలో నిరాకరణ లేదా జాప్యం, పేరు బదిలీ మరియు క్యాటగిరి మార్పు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి, బకాయిల చెల్లింపు వంటి సమస్యలను పరిశీలించి పరిష్కారం చేయబడుతుంది అని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను స్వయంగా వచ్చి వెల్లడించి, తగు పరిష్కారం పొందవచ్చునని DE గోపాల కృష్ణ అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కందుకూరు డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాలకు చెందిన వినియోగదారులు తమ సమస్యలను తెలిపేందుకు సదస్సులో పాల్గొనవచ్చు. ఈ సమావేశం ద్వారా విద్యుత్ వినియోగదారులకు వారికి ఎదురైన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని గోపాల కృష్ణ తెలియజేశారు.

# రైతుల సమస్యలపై వ్యవసాయ కమిషన్ సభ్యులను కలిసిన చర్ల వెంకట్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, కమిషన్ సభ్యులు కె వి ఎన్ రెడ్డి ని బీఆర్కే భవన్లో కలిసి రైతుల సమస్యలను వివరించారు ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జి శ్రీనివాస్ మూర్తి, పి. అశోక్ బాబు, బి. నర్సింలు, ఎం. ఎ. అజీజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, రైతులకు ఎదురవుతున్న సమస్యలు, పంటల మద్దతు ధరలు, సాగు నీటి కష్టాలు వంటి అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. రైతుల హక్కులు, సంక్షేమం కోసం కార్యాచరణ చేయాలని కమిషన్ సభ్యులకు వినతి పత్రాలు అందజేశారు. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, రైతుల సమస్యలను సమీక్షించి, తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చించి, న్యాయం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు రైతు నాయకులు పాల్గొని, తమ సమస్యలను వివరించారు. కమిషన్ సభ్యులు రైతు సమస్యలను గమనించి, తగు చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

# వెల్దండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ



**వెల్దండ, జనవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వెల్దండ మండల కేంద్రంలో ఈ నెల 24న శుక్రవారం ఉదయం 10 గంటల నుండి గ్రామపంచాయతీ కార్యాల ఆవరణలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించబడనుంది. ఈ గ్రామ సభలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను ప్రకటించనున్నారు. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియగా ఉంటుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు లభిస్తుందని మండల కార్యదర్శి గిరి వివరించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కాకుండా ఈ పథకాలకోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ సభలో పథకాల వివరాలు గ్రామ ప్రజలకు తెలియజేయబడతాయి మరియు వారి అభిప్రాయాలను సేకరించడం జరుగుతుంది. గ్రామ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళ సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెల్దండ గ్రామపంచాయతీ ప్రజలకు సూచించింది. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగాలని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఈ గ్రామ సభ ముఖ్యమని మండల కార్యదర్శి గిరి తెలిపారు.

# ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల తేదీలు విడుదల

## మే 3 నుంచి 9వ తేదీ వరకు పరీక్షలు




అమరావతి,(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ఏపీలో గ్రూప్-1 ఉద్యోగాల నియామకం కోసం మెయిన్స్ పరీక్షల తేదీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు ఎగ్జామ్స్ నిర్వహించనుంది. ప్రిలిమ్స్‌లో 4,496 మంది అభ్యర్థులు అర్హత సాధించగా వారిలో 1:50 చొప్పున అభ్యర్థులను మెయిన్స్‌కి ఎంపిక చేసింది. 2023 డిసెంబర్?లో అప్పటి వైసీపీ ప్రభుత్వం 89 గ్రూప్?-1 ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 మార్చి 17న ప్రిలిమ్స్ ఎగ్జామ్స్‌ను నిర్వహించింది. వైసీపీ సర్కార్ ఎన్నికల సమయంలో హడావుడిగా ప్రిలిమ్స్ నిర్వహించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, మెయిన్స్ పరీక్ష రాసేందుకు తగిన గడువును ఇవ్వాలని కమిషన్‌ను పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అమలాపురంలో మెయిన్స్ పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ పరీక్షలను డిస్క్రిప్టివ్ టైప్?లో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ ఇన్‌చార్జి కార్యదర్శి ఐ . నరసింహమూర్తి తెలిపారు. మెయిన్స్ ప్రశ్నాపత్రాన్ని ట్యాబ్‌లలో పొందుపరచి ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

# సీఐ రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు



వెల్దండ, జనవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

వెల్దండ మండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ జంగిలి యాదగిరి ఈరోజు భూత్పూర్ సీఐ రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా భూత్పూర్ పోలీస్ స్టేషన్లో సీఐ రామకృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళితే, వెల్దండ పోలీస్ స్టేషన్లో సీఐగా పని చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సీఐ రామకృష్ణ, పోలీస్ డిపార్ట్మెంట్లో ఎన్నో రివార్డులు మరియు అవార్డులు అందుకున్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అసాంఘిక కార్యకలాపాలను అదుపు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సీఐ రామకృష్ణ మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి కొనియాడారు.

# ఆజీనాపూర్ గ్రామ సభలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని ఆజీనాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, రైతుల రుణమాఫీ, మహాలక్ష్మి గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు అందుతాయని ఆయన తెలిపారు. ఎలాంటి అపోహలకు గురి కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి దక్కుతుందని, ప్రజా పాలనలో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ సభలో పాల్గొన్న అధికారులు మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్



వెల్దండ, జనవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

వెల్దండ మండల పరిధిలోని కుప్పగడ్ల గ్రామంలో ప్రజా పాలన భాగంగా మండల అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ప్రభుత్వం ఇస్తామన్న ఆర్ గ్యారంటీలు మరియు ప్రజా పాలనలో నాలుగు పథకాలను ప్రకటించారు. గ్రామ ప్రజల తరఫున కుప్పగడ్ల మాజీ సర్పంచ్ శ్రీ ముక్తాల శేఖర్, నిజమైన లబ్ధిదారులకు మరియు నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డు నిరంతర ప్రక్రియగా ఉంటుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు లభిస్తుందని, ఎలాంటి అపోహలకు గురి కాకుండా ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రంప్ చర్యలపై భారత్ నిశిత పరిశీలన

## -ఆచితూచి వ్యవహరిస్తున్న మోడీ సర్కార్



హైదరాబాద్, (నీలగిరి ఎక్స్ ప్రెస్)

అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్‌లో నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులపై కఠిన వైఖరిని అవలంబిస్తున్నారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. తద్వారా వలసలను తగ్గించొచ్చని అధ్యక్షుడు భావిస్తున్నారు. నేపథ్యంలో ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది. అగ్రరాజ్యంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించింది. వాటిపై ఎలాంటి దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడుతోంది. ట్రంప్ పాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం. సరైన పత్రాలు లేకుండా దాదాపు 18,000 మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు. కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసించేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు. అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది. అయితే, దీన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదు' అని ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించనున్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఇక ట్రంప్ చర్యల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం భారతీయులను తిరిగి వెనక్కి రప్పించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

# రేషన్‌కార్డుదారులకు మరో శుభవార్త

## -త్వరలో రేషన్‌షాపుల్లోనే కొడిగుడ్ల పంపిణీ




హైదరాబాద్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)

తెలంగాణలోని రేషన్ కార్డు దారులకు మరో కొత్త శుభవార్త వినిపించనుంది. కోడిగుడ్డులోని పోషక విలువలను దృష్టిలో ఉంచుకొని రేషన్ షాపుల్లో గుడ్లు కూడా పంపిణీ చేయాలని నేషనల్ ఎగ్ చికెన్ ప్రమోషన్ కౌన్సిల్ (ఎన్ఈసీపీసీ) తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. సాధారణంగా రేషన్ షాపుల్లో పప్పులు, బియ్యం, నూనెలు వంటి నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తుంటారు. అయితే గుడ్డులోని పోషకాల దృష్ట్యా రేషన్ ద్వారా వీటిని కూడా సప్లై చేయాలని ఎన్ఈసీపీసీ చెబుతోంది. ఈ క్రమంలో గుడ్డు ప్రాధాన్యతను, అందులోని పోషక విలువలను వివరిస్తూ కౌన్సిల్ రూపొందించిన ప్రత్యేక క్యాలెండర్‌ను మంగళవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ బాలస్వామి, పౌల్ట్రీ ఇండియా వ్యవస్థాపకుడు పొట్లూరి చక్రధర్‌రావు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వారానికి 6 గుడ్లు, అంగన్‌వాడీల్లో గర్భిణులకు రోజుకు 2 గుడ్లు, పనికి ఆహార పథకంలో పనిచేస్తున్న వారికి నెలకు 30 గుడ్లు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. ఎన్ని గుడ్లు తిన్నా ఆరోగ్య సమస్యలు రావని, గుడ్డు సంపూర్ణ పౌష్టికాహారమని, కొలెస్ట్రాల్?పెరుగుతుందన్న అపోహను వీడాలన్నారు.?రేషన్ కార్డు ద్వారా ప్రజలకు కూడా నెలకు కనీసం 30 గుడ్లు అందిస్తే సామాన్య, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ఉంటారని చెప్పుకొచ్చారు. తగిన పోషకాలు వారికి అందుతాయని వివరించారు. ఈక్విప్ మ్యాన్యుఫాక్చర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయసింగ్, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ జోనల్ ఛైర్మన్ ఎశేఖర్‌రెడ్డితోపాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక ఎన్ఈసీపీసీ తాజా ప్రతిపాదనపై రేవంత్ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కూళ్లు, అంగన్‌వాడీల్లో విద్యార్థులకు, గర్భిణులకు ప్రభుత్వం ఉచితంగా గుడ్లు అందిస్తుంది. ఒక వేళ సర్కార్ ఈ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందిస్తే రేషన్ కార్డు దారులకు కూడా ఉచితంగా ఇస్తారా? లేదా సబ్సిడీతో పంపిణీ చేస్తారా? అనేది ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంది.

# ఆర్జీకర్ కేసులో అందరి వాదనలు వింటాం

## బెంగాల్ సర్కార్ పిటిషన్‌పై సిల్దా కోర్టు వెల్లడి
## కేసును సోమవారానికి వాయిదా



కోల్‌కతా, (నీలగిరి ఎక్స్ ప్రెస్)

ఆర్జీకర్ ఘటనలో దోషి సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష విధించాలంటూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించిన క్రమంలో.. అందరి వాదనలు విన్న తర్వాతే ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను పరిగణలోకి తీసుకుంటామని న్యాయస్థానం తెలిపింది. దోషి సంజయ్ రాయ్, సీబీఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాత ఆ పిటిషన్‌ను స్వీకరిస్తామని స్పష్టం చేసింది. ఈ కేసుపై సోమవారం విచారణ జరుపుతామని తెలిపింది.కాగా, ఈ కేసులో నిందితుడికి సియాల్దా కోర్టు విధించిన శిక్ష సరిపోదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయడాన్ని సీబీఐ వ్యతిరేకించింది. కేసును విచారించిన సంస్థగా శిక్ష విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు తమకు మాత్రమే ఉందని.. ఇందులో జోక్యం చేసుకొనే అధికారం ప్రభుత్వానికి లేదని పేర్కొంది. గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన కేసుపై ఇటీవల విచారణ జరిపిన కోల్‌కతాలోని సియాల్దా కోర్టు నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు విధించింది. అలాగే బాధిత కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం చెల్లించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఘటన అరుదైన కేసు కేటగిరీలోకి రాదని వ్యాఖ్యానించింది. మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని వివరించింది. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దోషికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.

# యూజర్లకు ఎయిర్‌టెల్ షాక్

## రీఛార్జ్ ప్లాన్‌ల నుంచి డేటా తొలగింపు

న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్ ప్రెస్)

ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ యూజర్లకు షాకిచ్చింది. ఇప్పటికే అందిస్తున్న రెండు రీఛార్జి ఎ÷-లాన్లపై ఇచ్చే డేటాను తొలగించింది. వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ప్లాన్లు తీసుకురావాలని టెలికాం కంపెనీలకు ట్రాయ్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎయిర్‌టెల్ రూ.509 ఎ÷-లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. ఈ రీఛార్జితో అన్‌లిమిటెడ్ వాయిస్‌కాల్స్, 900 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఇక రూ.1,999 రీఛార్జి ప్లాన్‌తో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఈ ప్లాన్ 365 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. ఈ రెండు రీఛార్జి ప్లాన్లపై ఇంతకు ముందు డేటా కూడా అందించేది. తాజాగా ఆ సదుపాయాన్ని తొలగించింది. త్వరలోనే జియో కూడా అదే బాటలో పయనించే అవకాశం ఉందని తెలుస్తోంది. అది అందిస్తున్న రూ.479, రూ.1999 ఎ÷-లాన్లపై డేటా తొలగించే అవకాశం ఉందని ఓ టిప్‌స్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు అన్ని టెలికాం కంపెనీలు వాయిస్, ఎస్సెమ్మెస్‌తో పాటు డేటా కలగలిపిన ఎ÷-లాన్‌లు అందిస్తున్నాయి. ఇంటర్నెట్ అవసరం లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లో రీఛార్జి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ఎ÷-లాన్లు తీసుకురావాలని ఆయా కంపెనీలను టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) తాజాగా ఆదేశించింది. స్పెషల్ టారిఫ్ వోచర్లు తీసుకురావాలంటూ సూచించింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌టెల్ తన రెండు రీఛార్జి ఎ÷-లాన్లలో డేటాను తొలగించింది. త్వరలో జియో కూడా ఇదే బాటలో పయనించే అవకాశం ఉన్నట్లు సమాచారం.